రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

- వాటర్ షెడ్ యాత్ర ప్రారంభంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, మార్చి 21 : రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులు అత్యాధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. జిల్లాలో చేపడుతున్న వాటర్ షెడ్ యాత్రను మండంలోని పుట్టపాక గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 22 మీటర్లకు భూగర్భ జలాలు పడిపోయాయని, భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ పుట్టిన రోజున, పెళ్లి రోజున కచ్చితంగా మొక్కలు నాటి వాటిని సంరక్షిచాలని సూచించారు. ప్రతి చుక్కకు ఎక్కువ పంట పండించాలనే లక్ష్యంతో వ్యవసాయం చేయాలని తెలిపారు. రైతులు పండ్ల తోటలు, కూరగాయల సాగు వైపు అలోచించాలని సూచించారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి పద్మజారాణి, భూగర్భ శాఖ జిల్లా అధికారి జ్యోతికుమార్, వాటర్ షెడ్ జాయింట్ కమిషనర్ నరసింహులు, ప్రాజెక్ట్ అధికారి అలీ, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహ, ఏపీఓ ప్రశాంతి, ఏపీఎం యాదయ్య, నాయకులు నోముల మాధవరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ లక్ష్యాన్ని చేరుకోవాలి : అదనపు కలెక్టర్

చౌటుప్పల్, మార్చి 21 : ఎల్ఆర్ఎస్ లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో చేరుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకుంటే 25శాతం రాయితీ పొందవచ్చన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లలో వేగవంతం పెంచాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈ రాములు, అధికారులు హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలి

- జడ్పీ సీఈఓ శోభారాణి

మంతపురిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

ఆలేరు రూరల్, మార్చి 21 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలని జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని మంతపురి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అంచనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వన సేవకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం : సీపీఎం

ఓటరు చైతన్యంపై అవగాహన కల్పిస్తున్న మల్లేశం

ఆలేరు రూరల్, మార్చి 21 : ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మండలంలోని శర్భనాపురంలో స్థానిక ఎన్నికలు, ఓటరు చైతన్యంపై ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధమన్నారు. రాజకీయాలు పూర్తిగా డబ్బుమయమై, స్వార్థ పూరితమై ఓటు వేసే ప్రజలను పాలకులు చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. ప్రజలు స్వతంత్రంగా ఎవరి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, నాయకులు సుదగాని సత్యరాజయ్య, కారె రాజు, సైదపురం నర్సయ్య, సుదగాని నర్సమ్మ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాంపల్లి వెంకటేశం, S/o. పాపయ్య, R/o. పారుపల్లి గ్రామం, రాజాపేట్ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా గారు మార్టిగేజు లోను నిమిత్తము యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు గ్రామంలో సర్వే నెం. 1046/అ, ప్లాటు నెం 3, విస్తీర్ణం 200 చ.గ.లను "PIRAMAL CAPITAL & HOUSING FINANCE LTD" సిద్దిపేట బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ రాంపల్లి వెంకటేశం గారు ఇట్టి ప్రాపర్టీని చీర మధు S/o రామస్వామి, R/o కుర్మవాడ, జనగామ టౌన్ గారి నుండి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం. 13008/2019 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెంబర్లు 1600/2013 మరియు 19342/2016 గలవి పోయినవని రాంపల్లి వెంకటేశం గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్లపై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో పిరమల్ కేప్టల్ హౌజింగ్ ఫైనాన్స్ లి॥ సిద్దిపేట బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

ఫేక్ కాల్ చేసే వారి ఖాతాల్లోకి డబ్బులు పంపించవద్దు

- మున్సిపల్ కమిషనర్ రామలింగం

భువనగిరి అర్బన్, మార్చి 21 : గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఇంటి పన్ను బకాయిలపై ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వడంతో పాటు తక్కువగా తీసుకుంటామని చెప్తే వారి ఖాతాల్లోకి డబ్బులు పంపించవద్దని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆస్తి పన్ను విషయంలో ఫేక్ కాల్స్ చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, పట్టణ ప్రజలు అటువంటి కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయ బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి, మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు. ఫేక్ కాల్ చేసే వారికి డబ్బులు పంపిస్తే తమకు సంబంధం లేదని తెలిపారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము

దేవాదాయ - ధర్మాదాయ శాఖ

గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥ కనగల్, జి॥ నల్లగొండ.

తేది: 18.03.2025

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:24-03-2025 సోమవారం రోజున మ॥గం॥ 1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాలయ ప్రాంగణంలో వేలము నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర. సం	వేలము వివరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	తలనీలాలు సేకరణ హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	3,00,000-00	1000-00	తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంకుపై Telangana Grameena Bank నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న ఎడల తీయవలెను.
2	వాహనాలకు బొట్టుపెట్టుకొను హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	2,00,000-00	1000-00	
3	కొబ్బరి చిప్పల సేకరణ హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	1,00,000-00	1000-00	
4	చీరలు-వడిబియ్యం సేకరించుకొను హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	1,00,000-00	1000-00	

నోటు: డిపాజిట్/నగదు డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు కార్యనిర్వహణాధికారి శ్రీ యల్లమ్మ దేవస్థానము, గ్రా॥ దర్వేశిపురం పేరు మీద తీయవలెను.

చీదేటి వెంకట్‌రెడ్డి, చైర్మన్ & ధర్మకర్తల మండలి, సెల్: 9441562155

శ్రీ జిల్లేపల్లి జయరామయ్య, కార్యనిర్వహణాధికారి, సెల్:9951999438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 90000 10884, 9949609848

ఎల్ ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ హనుమంతరావు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 21 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు 25శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. అనధికార లేఅవుట్ ప్లాట్లు, అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఈ నెల 31లోగా క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. దీనిపై అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

వలిగొండలో హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

మోత్కూరు, మార్చి 21 : పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు పరీక్ష సజావుగా సాగింది. మోత్కూరు మండలంలో 468 మంది విద్యార్థులకు గానూ వంద శాతం హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 183 మంది, సెక్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలో 230 మంది, దాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, మెడికల్ కిట్లతో సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు అబ్జర్వర్ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు.

చౌటుప్పల్ : మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 1,155 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా.. ఒక్కరు మాత్రమే గైర్హాజరయ్యారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు.

రాజాపేట : మండలంలోని రాజాపేట బాలికల, బాలుర, రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 429 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఈఓ చందాకు రమేశ్ కుమార్ తెలిపారు.

మోటకొండూర్ : మండలంలో 205 మంది విద్యార్థులకు గాను అందరూ పరక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, సర్వేల్ గురుకులంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 169 మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారు.

ఆలేరు టౌన్ : మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 585 మంది విద్యార్థులకు గాను 584 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్‌రెడ్డి సందర్శించారని ఎంఈఓ ఎర్ర లక్ష్మి తెలిపారు.

బొమ్మలరామారం : మండలంలో రెండు సెంటర్లలో నిర్వహించిన పరీక్షకు 505 మంది విద్యార్థులకు గాను 504 మంది హాజరైనట్లు మండల విద్యాధికారి రోజారాణి తెలిపారు.

వలిగొండ : మండలంలో 545 మంది విద్యార్థులకు గాను ఒక్కరు మినహా అందరూ పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ సుంకోజు భాస్కర్ తెలిపారు.

భూదాన్ పోచంపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 219 మంది, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 155 మంది, కృష్ణవేణి పాఠశాలలో 187 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను స్క్వాడ్ గోపాల్‌రెడ్డి పర్యవేక్షించారు.

చౌటుప్పల్ : పరీక్ష కేంద్రం వద్ద విక్టరీ చూపుతున్న విద్యార్థినులు

రాజాపేటలో విద్యార్థుల హాల్ టికెట్లను చెక్ చేస్తున్న ఉపాధ్యాయులు

ఏప్రిల్ 8నుంచి సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర

భువనగిరి అర్బన్, మార్చి 21 : సికింద్రాబాద్ ఐఆర్టీసీ ఆధ్వర్యంలో భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్టు రైలు ఏప్రిల్ 8న సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ప్రారంభమవుతుందని ఇండియన్ రైల్వే క్యాటరింగ్ టూరిజం కార్పొరేషన్ సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ కిశోర్, మార్కెటింగ్ ఇన్‌చార్జి నరేశ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ మీదుగా ఉజ్జయినికి వెళ్తుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో ఏడు జ్యోతిర్లింగాలైన ఉజ్జయిని మహాకాళేశ్వర్, ద్వారకా నాగేశ్వర్, సోమనాథ్, భీమాశంకర్, త్రయంబకేశ్వర్, గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాల దర్శనం అనంతరం ఏప్రిల్ 18న తిరుగు ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఇందులో నాన్ ఏసీ టికెట్ ధర రూ.20,980, థర్డ్ క్లాస్ ఏసీ రూ.33,735, సెకండ్ క్లాస్ ఏసీ 44,375 రూపాయలు ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాలకు IRCTCTOURISM.COM లో గానీ లేదా 9701360701, 9281030711 నంబర్లలో గానీ సంప్రదించాలని సూచించారు.

'ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలి'

మోత్కూరు : మండలంలోని పాటిమట్లలో శనివారం నిర్వహించనున్న ప్రజా నాట్యమండలి ప్రజా యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం గ్రామంలో జరిగిన పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళాకారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి యాదయ్య, సోమయ్య, అన్నవరం నారాయణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) : కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత శుక్రవారం ప్రారంభించారు. నాయకులు భిక్షపతి, దశరథగౌడ్, వెంకన్న, సత్తయ్య, నాగరాజు, లింగయ్య, అజీమొద్దీన్, సతీశ్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

సభలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 21 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని, ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు చేతన్యం – ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి అనాజీపురంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం పేరుతో దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య అంతరాలను సృష్టించిందన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజలపైన భారాలు మోపుతుందని విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పేదలు, మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం సీనియర్ నాయకుడు గునుగుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా నాయకులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కోమటి రెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, బొల్లెపల్లి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి : అశోక్‌రెడ్డి

రైతులకు సభ్యత్వం అందజేస్తున్న మేక అశోక్‌రెడ్డి

రామన్నపేట, మార్చి 21 : రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం రైతు సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పూర్తి స్థాయి రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మూడు ఎకరాల్లోపు అనేక మందికి రైతుభరోసా పడలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, నాయకులు అంబటి మల్లారెడ్డి, రమేశ్, ప్రభాకర్, ఉపేందర్, నర్సింహ, సత్తయ్య, మల్లారెడ్డి, రుక్మారెడ్డి, సుభాశ్‌రెడ్డి, మల్లేశం, నర్సింహ పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు అడిగితే అక్రమ అరెస్టులా?

- ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్

భూదాన్ పోచంపల్లి : పోలీస్‌స్టేషన్‌లో పీవైఎల్ నాయకులు

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్

యాదగిరిగుట్ట, మార్చి 21 : విద్యారంగానికి 20శాతం నిధులడిగితే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ నిర్వహించతల పెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఆయనను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి 7.57శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయించడాన్ని నిరసిస్తూ చలో అసెంబ్లీకి మద్దతు తెలిపేందుకు వెళ్తుంటే అరెస్టు చేశారన్నారు. ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు.

పీవైఎల్ నాయకుల ముందస్తు అరెస్ట్

భూదాన్ పోచంపల్లి : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడికి తరలిన పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, మండల నాయకుడు పోతగల నరసింహను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్ట్ హేయమైన చర్య అని శివ అన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

చౌటుప్పల్, మార్చి 21 : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దోనూరి శ్రావన్‌రెడ్డి, సాగర్, అజయ్, మల్లేశ్, సాయిచందు, వరుణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

భువనగిరి అర్బన్, మార్చి 21 : మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని వెటర్నరీ దవాఖానలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఎలా బలోపేతం కావాలో, న్యాయ సేవలను, గృహహింస చట్టాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులున్నా టోల్ ఫ్రీ నంబర్ 181, పిల్లల కోసం ఏర్పాటు చేసిన 1098 గానీ, 112 నంబర్‌ను గానీ వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మహిళా కౌన్సిలింగ్, సఖి సెంటర్లను మహిళా బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో సార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ విజయ, ప్రభుత్వ మహిళా డాక్టర్ వీణ, ప్రోగ్రాం సిబ్బంది సరిత, కృష్ణవేణి, కవిత, శ్రీనివాస్‌రావు, రాజేశ్, శోభ, స్వరూప, లావణ్యదేవి, రేణుక పాల్గొన్నారు.

చేనేత కళా నైపుణ్యం అద్భుతం

- ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థుల బృందం

చేనేత డిజైన్లను పరిశీలిస్తున్న ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి, మార్చి 21 : సాంప్రదాయ వారసత్వ చేనేత కళా నైపుణ్యం అద్భుతమని ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు పేర్కొన్నారు. హైదరాబాద్ జేడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీకి చెందిన 120 మంది విద్యార్థుల బృందం శుక్రవారం భూదాన్ పోచంపల్లిని సందర్శించారు. స్థానిక కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్, టూరిజం పార్క్, చేనేత సహకార సంఘాన్ని వారు సందర్శించారు. సంఘంలో చేనేత వస్త్రాలను తిలకించారు. కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్‌లో చిటికి, వస్త్రాల తయారీ ప్రక్రియ, రంగుల అద్దకం, టూరిజం సెంటర్‌లో భూదానోద్యమానికి సంబంధించిన చిత్రాలను వారు పరిశీలించారు. కళాకారుల నైపుణ్యాన్ని ప్రశంసించారు. విద్యార్థులకు హెచ్ఓడీ దిశ, అధ్యాపకులు ప్రియా సీమాన్ శ్వేత మార్గదర్శనం చేశారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన